# రెండేళ్ళ తపస్సు



నవరసాలు అభినయించడం ఎంత కష్టమో; వాటిని చిత్రాలుగా మలచడం అంతకంటే కష్టం.

ఈ నవరసాలను బొమ్మలుగా గీయాలని బాపుగారికి చెప్పినప్పుడు ఇది చాలా పెద్ద భారం అన్నారట. అయినా గీస్తానని హామీ ఇచ్చారు.

అయితే వాటిని చిత్రాలుగా మలచడానికి ఆయనకి రెండు సంవత్సరాలు పట్టింది. రమణ గారితో కలిసి ఆయన అనేక నాట్య శాస్త్ర గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, శాసనాలు కూడా శోధించి చివరికి చిత్రాలుగా మలిచారట.

నవరసాలను బొమ్మలుగా చూసే అదృష్టం కలగడానికి వెనుక బాపు గారి పరిశ్రమ ఇంతా అంతా కాదు.

తెలుగుతనాన్ని; తన కళా నైపుణ్యాన్ని జోడించి మరీ గీసిన రస గుళికలు ఈ నవరసాలు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.